క్లుప్తంగా

వైఎస్సార్ విగ్రహం ఆవిష్కరణ



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: మండల కేంద్రమైన ముదిగుబ్బలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఇందుకూరు నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముదిగుబ్బలోని 2 నుంచి 7 వరకు ఉన్న వార్డుల్లో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోమారు ముఖ్యమంత్రిని చేయాలని, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, సేవేనాయక్, లోకేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి క్రిష్టారెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి, కుల్లాయప్ప, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేయాలి



'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం.

తాడిమర్రి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా నార్సింపల్లి, తాడిమర్రి, ఎం.అగ్రహారం గ్రామాల్లో వైస్ ఎంపీపీలు యర్రగంగు కృష్ణమనాయుడు, బీసాని లింగమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులుతో కలసి సమావేశం నిర్వహించి పోస్టర్ విడుదల చేశారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, రోజారమణి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మదమంచి మల్లికార్జున నాయుడు, నాయకులు శంకర్‌రెడ్డి, బండారు పెద్దఓబిలేసు, సన్నప్పయ్య, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



ధర్మవరంలోని మున్సిపల్ పాఠశాలలో సరస్వతీ తల్లికి పూజలు చేసిన దృశ్యం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్‌ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం టెన్త్ విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించారు. ఎంఈఓలు రాజేశ్వరిదేవి, గోపాల్‌నాయక్, హెచ్‌ఎం ఉమాపతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమణ, కౌన్సిలర్ కేతా లోకేష్, మాజీ కౌన్సిలర్ బీరే ఎర్రిస్వామి పాల్గొన్నారు.
ఓడీచెరువు : మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.
నల్లచెరువు: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, ఎంఈఓలు తిరుపాల్ నాయక్, చెన్నకేశవులు, ఉపాధ్యాయులు శ్రీనాథ్‌రెడ్డి, రఫి, సుబహాన్, స్కూల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ మదార్‌వలి పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



కదిరిలో పోలీసుల కవాతు

ముదిగుబ్బ: సార్వత్రిక ఎన్నికలల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో ధైర్యం నింపేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఎనుములవారిపల్లిలో పోలీసులు కవాతును నిర్వహించారు. రూరల్ సీఐ కృష్ణంరాజు నాయక్, పట్నం ఎస్ఐ నరసింహుడు పాల్గొన్నారు.
కదిరి టౌన్: నిజాంవలీ కాలనీలో ఎస్ఐ బాబ్జాన్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఏఎస్ఐ సుబ్బరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే మళ్లీ పట్టం కట్టండి

- ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గడచిన 57 నెలల్లో పట్టణ, గ్రామాల ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డితో కలిసి గురువారం ఆయన బుక్కపట్నం మండలం గశికవారిపల్లి సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిందన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజాధనాన్ని దోచుకున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో పారదర్శకమైన పాలన అందిస్తోందన్నారు. పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం జగనన్న 99 శాతం నెరవేర్చారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. ముదిగుబ్బ–బుక్కపట్నం–పుట్టపర్తి మీదుగా కోడూరు తోపు వరకు రూ.1750 కోట్లతో 80 కిలో మీటర్ల మేర 342వ జాతీయ రహదారి పనులు 70 శాతం పూర్తయ్యాయన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. గశికవారిపల్లిలో రూ.కోటికిపైగా నిధులతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందరెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల గ్రామ సచివాయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడి, మాజీ ఎంపీటీసీ రంగారెడ్డి, మిద్దె భాస్కర్‌రెడ్డి, కేశవరెడ్డి, డీలర్ శ్రీనాథ్, మాజీ సర్పంచ్ త్రోయిదాక్షుడు, సొసైటీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, చింతల్‌రెడ్డి, రాఘవరెడ్డి, కిష్ట, నారాయణస్వామి, ఎస్ఐ సురేష్, ఎంపీడీఓ శ్రీనివాసులు, డీటీ రామకృష్ణ పాల్గొన్నారు.

రేపు మారాలలో...

బుక్కపట్నం మండలం మారాలలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఉంటుందన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్

బత్తలపల్లి: బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రూ.43 లక్షలతో నిర్మించిన బత్తలపల్లి గ్రామ సచివాలయం–2 నూతన భవనాన్ని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, సర్పంచ్ అక్కిం కాశమ్మ గురువారం ప్రారంభించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగనన్నతో సాధ్యమైందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజలకు మరింత చేరువైందన్నారు. హామీలన్నీ నెరవేర్చి, అద్భుతమైన వ్యవస్థను తీసుకువచ్చిన సీఎం వైఎస్ జగన్‌కు, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని కోరారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

- కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంచి చేసినందుకే ఆ పార్టీ అభ్యర్థి అయిన తనను చిరునవ్వుతో ప్రజలు స్వాగతిస్తున్నారని కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. చలమకుంట్లపల్లి పంచాయతీ పరిధిలోని చలమకుంట్లపల్లి, పందులకుంట, జౌకల గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఓర్వలేని ప్రతిపక్షాలు తోడేళ్ల గుంపులా ఏకమై మనమీదకు వస్తున్నాయని, వాటిని దీటుగా ఎదుర్కోవాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో తనకు లబ్ధి కలిగిందని చెప్పిన గీతాంజలి వ్యాఖ్యలను ఓర్వలేక టీడీపీ సోషల్ మీడియా ఆమెపై ట్రోలింగ్‌కు పాల్పడి ఆత్మహత్య చేసుకునేలా చేశారన్నారు. దుష్టచతుష్టయం కుట్రలను తిప్పికొట్టి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు.

సమస్యపై తక్షణ స్పందన

పందులకుంట నుంచి కదిరికి పాఠశాలకు వెళ్లేందుకు బస్సు లేదని సమన్వయకర్తకు కొందరు విద్యార్థులు చెప్పారు. వెంటనే ఆయన డీఎం మైనోద్దీన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ నారపరెడ్డి, ఎంపీటీసీ కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, నాయకులు లింగాల మధుసూధన్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, మణికంఠనాయక్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మగ్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: పట్టణంలోని 15వ వార్డులో అబూబకర్ మసీదులో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మగ్బూల్ అహ్మద్ మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. నాయకుడు రఫిక్ తదితరులున్నారు.

సీఎం జగన్‌తోనే సొంతింటి కల సాకారం



మాట్లాడుతున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి, చిత్రంలో జెడ్పీటీసీ కోటి సుధ

బత్తలపల్లి: అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. జగనన్న లేఅవుట్‌లోని లబ్ధిదారులు 320 మందికి బత్తలపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం ఇంటి స్థల శాశ్వత హక్కు పత్రాలను(రిజిస్ట్రేషన్) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు జగనన్న ఏకంగా ఊర్లనే నిర్మించారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో పేదలు నిలువ నీడ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పేదలకు పక్కా ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరైనట్లు తెలిపారు. ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఈఓఆర్డీ దివాకర్, సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప, సర్పంచు అక్కిం కాశమ్మ, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మండల కన్వీనర్ మాధిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు చిన్న శివారెడ్డి, ఆదినారాయణరెడ్డి, మండల నారాయణ, సాకే రాజు, జిక్రీయా, కొంకా ప్రసాద్, ఈడిగ క్రిష్టా, సూరీ, ముసలప్ప, కార్యదర్శులు నారాయణస్వామి, అశోక్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- మహిళా సంఘాలకు రూ.28 లక్షల అందజేత



చెక్కులు అందుకున్నవారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ధర్మవరం అర్బన్: మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన నివాసంలో పట్టణంలోని 56 సమాఖ్య సభ్యులకు రూ.50వేలు చొప్పున రూ.28 లక్షలు చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి చేతులమీదుగా పంపిణీ చేశారు. పొదుపు సంఘాల సభ్యులకు మెప్మా సంస్థ రివాల్వింగ్ ఫండ్ కింద అందించే రుణాలను ఏదైనా వ్యాపార రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. చిన్నపాటి వ్యాపారాలు చేసి ఆర్థికంగా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది వెంకటేష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పలు అనారోగ్య కారణాలతో సొంత డబ్బుతో వైద్యం చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 17 మంది బాధితులకు రూ.21.93 లక్షల చెక్కులను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం తన నివాసంలో అందించారు. బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ముష్టూరులో ఎమ్మెల్యే ప్రచారం

బత్తలపల్లి: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మలు శుక్రవారం ఈదుల ముష్టూరు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

కదిరి అర్బన్: రైతులు వ్యవసాయ రుణాలను మార్చి 30లోగా రెన్యూవల్ చేసుకోవాలని కదిరి నియోజకవర్గం పరిధిలోని సహకార పరపతి సంఘాల సీఈఓలు హనుమంతరెడ్డి, షామీర్‌బాషా, బయారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్, సుమశ్రీలు గురువారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు కేవలం వడ్డీ మాత్రమే చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలన్నారు. సకాలంలో రెన్యూవల్ చేసుకున్న రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు.
నల్లమాడ: నల్లమాడ వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, సీఈఓ కేశవులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైకేపీ కార్యలయ నూతన ఏపీఎంగా కుంచపు రవీంద్ర గురువారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.

డీఈఈ కార్యాలయం ప్రారంభం



డీఈఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని ఎస్.ఎస్‌గేట్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన డీఈఈ కార్యాలయాన్ని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. సబ్‌స్టేషన్‌లో భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలువురు నాయకులు ఈ విషయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నూతన భవనాన్ని మంజూరు చేయించారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన కార్యాలయం ముందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మ, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ మైలారపు గోవిందరెడ్డి, చెన్నేకొత్తపల్లి, నాగసముద్రం సర్పంచులు ధనుశ్రీ, సుధారాణి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, బి.కిష్ట, నారాయణ స్వామి, పూజారి ఆంజనేయులు, గాలి లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్బిరెడ్డి, ఓబుళేసు, గోపాల్‌రెడ్డి, డీఈఈ గంగాధరమ్, ఏడీ నాగేంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తజనసంద్రమైన దాదులూరు



ఆలయం వద్ద భక్తుల సందడి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

- వైభవంగా ముగిసిన పోతలయ్య స్వామి పరుష

కనగానపల్లి: దాదులూరులో పోతలయ్య గావుల మహోత్సవం జనసంద్రంగా మారింది. స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాలు, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో పరుష భక్తజన సంద్రంగా మారింది. స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజులుగా జరుగుతున్న పరుష గురువారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ పోతలయ్యస్వామిని దర్శించుకొన్నారు. ఆలయ ధర్మకర్త రామలింగారెడ్డి, పూజార్లు వారికి స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు వైఎస్సార్‌సీపీ నాయకులు పోతలయ్య స్వామిని దర్శించుకొన్నారు. పరుష సందర్భంగా ఏర్పాటు చేసిన మిఠాయి, గాజులు, ఇతర దుకాణాలు భక్తులతో కిటకిటలాడాయి.



పరుషలో పాల్గొన్న జనసందోహం



బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

ముగిసిన చెన్నకేశవ స్వామి ఉత్సవాలు

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెద్దకమ్మవారిపల్లి గ్రామం చింతతోపు సమీపంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న కేన్నకేశవ, బంగారు లింగమయ్య, పోతలప్ప స్వామి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు గ్రామస్తులు జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కుబడులను తీర్చుకొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

తాడిమర్రి: పోషక విలువలు ఉన్న ఆహారంతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ సరస్వతి సూచించారు. నిడిగల్లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ లలితమ్మ అధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఇతర ఆహారం తినిపించ కూడదన్నారు. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు పిల్లల వరకు అంగన్‌వాడీ కేంద్రం అందించే కోడి గుడ్లు, బాలామృతం తప్పని సరిగా తినిపించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను తూకం వేసి బరువు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ను శుక్రవారం ప్రారంభించనున్నట్లు జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరవుతారన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రాలను మహిళలకు పంపిణీ చేస్తారని తెలిపారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన ఉండాలి

బత్తలపల్లి: ఎన్నికల ప్రక్రియలోని ప్రతి అంశంపై అవగాహన, పూర్తి స్పష్టత ఉండాలని ఎంపీడీఓ శివనాగ ప్రసాద్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్లు, పోలింగ్, లెక్కింపు, ఫలితాలు వెల్లడి వరకు చేపట్టాల్సిన విధులను వివరించారు. ఎన్నికల కమిషన్ 'హ్యాండ్ బుక్'లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదవాలన్నారు. ఈఓఆర్డీ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ

ఓడీచెరువు : ప్రస్తుత సమాజంలో మహిళలే మహారాణులని, అన్ని రంగాలలో రాణిస్తున్నారని, అందుకే ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని ఎంపీపీ పర్వీన్ భాను కోరారు. మండల కేంద్రంలోని వైకేపీ పల్లవి మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 40 గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎక్కువ శాతం సంక్షేమ పథకాలన్నీ మహిళల ఖాతాల్లోనే జమ చేస్తున్నందున వాటిని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు.

ప్రైవేట్‌లో ఫీజుల్ని నియంత్రించండి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

కదిరి అర్బన్/ కొత్తచెరువు: కదిరి పట్టణంలో చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కొత్తచెరువు డీఈఓ కార్యాలయ ఏడీ నాగరాజుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ చైతన్య పాఠశాలలో అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, అనుమతి లేకున్నా 8వ తరగతి అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్,ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



ఆర్.కొత్తపల్లిలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

రామగిరి: ఆర్.కొత్తపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునేవారు. ఇటీవల గ్రామస్తులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే స్పందించి స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. ఎంపీపీ మీనుగ నాగమ్మ, మండల కన్వీనర్ కగ్రాహనుమంతరెడ్డి, సర్పంచ్ మీనుగ నాగరాజు గురువారం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శర్మ, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు

అమడగూరు: వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీకి 9 మంది డ్వాక్రా మహిళలను ఎంపిక చేసి గ్రామ జల సంఘాలను ఏర్పాటు చేశారు. మండలంలో 17 కమిటీలను ఎన్నుకున్నారు. ప్రతి ఇంటికీ రోజుకు 55 లీటర్ల తాగునీటిని అందజేసేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఏపీఎం గోపాల్, ఈఓఆర్డీ నసీమా, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అనిల్ పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు



నాగేశ్వరరావు (ఫైల్)

కదిరి టౌన్: పట్టణంలోని రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉన్న నాగేశ్వరరావు అనే వృద్ధుడు రెండు రోజులుగా కనిపించలేదని మనవరాలు జస్వంత్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ బాబ్జాన్ తెలిపారు. నాగేశ్వరరావుకు మతి స్థిమితం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ఐ తెలిపారు. ఆచూకీ కనిపిస్తే 7730003020, 7780493975కు ఫోన్ చేయాలన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

ధర్మవరం రూరల్: వసంతపురం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ నాగానందరెడ్డి హెచ్‌ఎం ఆంజినేయులు, ఉపాధ్యాయులు బాలరాజు, రామచంద్ర, భాస్కర్, శ్రీనివాసులు, అరుణ, పీసీ కమిటీ చైర్మన్ తరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.